RNI : APTEL / 2023 / 89152

1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 2  సంచిక : 48  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  ఆదివారం 26 జనవరి 2025  పేజీలు 8  : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02  ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Sunday 26 january 2025 PAGES : 8 PRICE : 5/-

## పెట్టుబడిదారులకు

# ఏపీ స్వర్గధామం

- రాష్ట్రానికి గూగుల్ వస్తే 'గేమ్ ఛేంజర్' అవుతుంది..
- లక్షల కోట్లతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తున్నాం
- రానున్న రోజుల్లో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతాయన్న చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకెళుతున్నామన్న సీఎం
- అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్ గేట్స్ తో చర్చించినట్లు వెల్లడి
- పెట్టుబడులకు నెట్‌వర్క్ చేయడానికి దావోస్ పర్యటన ఉపయోగపడిందని వ్యాఖ్య
- దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన చంద్రబాబు




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి మళ్లీ మొదలయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,148 కోట్లు ఇవ్వడంతో పనులు పునః ప్రారంభం అయ్యాయని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం మళ్లీ రివైవల్ ప్యాకేజీ ఇచ్చిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తులు సైతం నేడు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి భారీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన కొనసాగింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా నాలుగు రోజుల పాటు ఆయన ప్రఖ్యాత కంపెనీల ఈసీఓలు, ఛైర్మన్లతో వరుస భేటీలు నిర్వహించారు. ఈరోజు దావోస్ పర్యటన వివరాలను సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాకు వివరించారు. దావోస్ పర్యటన విజయవంతమైందన్న సీఎం.. విధ్వంసమైన ఏపీని గాడిలో పెడుతున్నామన్నారు. కేవలం 7 నెలల్లోనే ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించామని పేర్కొన్నారు. త్వరలోనే ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాబోతున్నాయని తెలిపారు. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా - మిగతా3లో




## విజయసాయి రెడ్డికి గొడ్డలి

# కలలోకి వచ్చిందేమో

- రాజకీయాల్లో ఉన్నా లేకపోయినా చేసిన తప్పునకు శిక్ష అనుభవించాల్సిందే
- పిల్లలను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదే
- దీన్ని ఎవరో గుర్తుచేయాల్సిన అవసరం లేదు
- అదే జరిగి ఉంటుంది.. అందుకే విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు
- విజయసాయికి గొడ్డలి కలలోకి వచ్చిందేమోనన్న మంత్రి అనిత
- అందుకే భయపడి రాజీనామా చేశారంటూ సెటైర్లు

**విశాఖ**

విజయసాయిరెడ్డి రాజీనామాపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత సెటైర్లు వేశారు. విజయసాయి రెడ్డికి గొడ్డలి కలలోకి వచ్చిందేమో.. అందుకే భయపడి రాజీనామా చేసి ఉండొచ్చని విమర్శించారు. రాజకీయాల్లో ఉన్నా లేకపోయినా చేసిన తప్పునకు శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. విశాఖ జువైనల్ హోమ్‌ను శనివారం నాడు వంగలపూడి అనిత పరిశీలించారు. - మిగతా3లో




## 'యమునా నదిలో మునిగితేలు'

- కేజ్రీవాల్‌పై మండిపడ్డ అమిత్ షా
- హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారు
- కేజ్రీవాల్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతాడని అమిత్ షా విమర్శించారు. ఢిల్లీని క్లీన్ చేస్తానని చెప్పి చేయలేదు
- యమునా నదిని శుభ్రం చేయిస్తానని చేయించలేదు

## వివేకా హత్యలో

# నిజం చెప్పారు

- మిగతా విషయాలు కూడా బయటపెట్టండి..
- విజయసాయి రెడ్డికి షర్మిల రిక్వెస్ట్
- విజయసాయిరెడ్డిని జగన్ ఎందుకు వదిలేశారు
- జగన్ రెడ్డి సన్నిహితులు ఒక్కొక్కరుగా ఎందుకు బయటకు వెళ్తున్నారు
- ప్రాణం పెట్టిన వాళ్లు ఎందుకు జగన్‌ను వీడుతున్నారని అనుమానం
- తన కుటుంబంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడారంటూ షర్మిల ఫైర్
- నాయకుడిగా జగన్ ఓడిపోయారని విమర్శ

**అమరావతి**



వైసీపీ సీనియర్ నాయకుడు విజయసాయి రెడ్డి రాజీనామాపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. విజయసాయి రెడ్డి రాజీనామా చిన్న విషయం కాదని ఆమె అన్నారు. తనను కాపాడుకోవడం కోసమే ఆయన్ను జగన్ బీజేపీలోకి పంపిస్తున్నారని ఆరోపించారు.
విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌కు విజయసాయి రెడ్డి అత్యంత సన్నిహితుడు అని తెలిపారు. జగన్ ఏ పని ఆదేశిసన్తే ఆ పనిచేయడం, ఎవరిని తిట్టమంటే వాళ్లను తిట్టడమే ఆయన పని అని అన్నారు. రాజకీయంగానే కాదు.. వ్యక్తిగతంగా కూడా - మిగతా3లో




## రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాల్లో సంయుక్తంగా కృషి

- భారత్, ఇండోనేషియాలు అంగీకారం
- మూడు రోజుల పర్యటనపై భారత్‌కు వచ్చిన సుబియాంతో ఆదివారం ఢిల్లీ కర్తవ్య పథ్‌లో గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

## గిరిపుత్రులకు

# ఇక 'డోలి' కష్టాలుండవు

- మన్యం ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి భారీ నిధులు
- పీఎం జన్‌మన్ పథకం కింద రూ.275 కోట్లు మంజూరు
- అల్లూరి జిల్లా పరిధిలో రోడ్లకు రూ.246 కోట్ల కేటాయింపుతో అగ్రతాంబూలం
- 265.16 కి.మీ పొడవున 71 రహదారుల నిర్మాణం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో ఎట్టకేలకు మోక్షం
- మన్యం ప్రాంతాల్లో పవన్ పర్యటనతో ప్రతిపాదనల ఫలితమే ఇది..
- కూటమి సర్కారుకు నీరాజనం పలుకుతున్న గిరిజనం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జనవరి 25)**

అంతరిక్షంలోకి రాకెట్లు పంపుతున్నాం.. కానీ ఓ ఆడ కూతురు ప్రసవానికి కనీసం అంబులెన్స్ పంపలేక పోతున్నాం.. పెద్ద పెద్ద విమానాలు నడుపుతున్నాం.. పెద్ద పెద్ద జబ్బులకు మందులు కనిపెడుతున్నాం కానీ గిరి శిఖర గ్రామాల ప్రజలకు కనీస సౌకర్యాలను ఇన్నాళ్ళూ కొనసాగిన ప్రభుత్వాలు కల్పించలేకపోయాయి.. కూటమి సర్కారు పరిపాలనలో ఇక అలాంటి పరిస్థితి ఉండరాదు. సరైన రహదారి మార్గాల్లేక ప్రసవ మరణాలు జరుగుతున్నాయనే అపప్రద రాకూడదంటూ... ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇటీవల మన్యం ప్రాంతాల పర్యటనలో అన్నారు. ఆయన చేపట్టిన గిరి గ్రామాల రహదారి నిర్మాణాలపై భారీ సంకల్పం ఎట్టకేలకు నెరవేరే సమయం వచ్చేసింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న పీవీటీజీ గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున నిధులు కేటాయించాయి. ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో భాగంగా అల్లూరి జిల్లాలోని 265.16 కి.మీ పొడవున - మిగతా3లో

## రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రాజీనామా

- వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డితో అన్నీ మాట్లాడాకే రాజీనామా చేశా
- వెన్నుపోటు రాజకీయాలు తనకు తెలియవు
- కాకినాడ పోర్ట్ వ్యవహారంలో తనకు సంబంధం లేదు
- ఇకపై భవిష్యత్‌లో రాజకీయాల మాట్లాడను
- తాను దేవుడిని నమ్మానని, నమ్మక ద్రోహం చేయనని స్పష్టం



**న్యూఢిల్లీ**

రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రిజైన్ లెటర్ సమర్పించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ పూర్తిగా వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేశానని విజయసాయిరెడ్డి చెప్పారు. ఉపరాష్ట్రపతికి తన రాజీనామా అందించాననీ, తన రాజీనామాను ఉపరాష్ట్రపతి ఆమోదించారని చెప్పారాయన. జగన్‌తో ఫోన్‌లో మాట్లాడాననీ, ఆయనతో అన్నీ మాట్లాడాకే రాజీనామా చేశానని - మిగతా3లో

# పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం

-మొదటిపేజీ తరువాయి

తయారుచేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళు_న్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

**నాడు ఐటీ.. నేడు ఏఐ**

తాను 4వ సారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్ ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నానని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నానని చెప్పారు. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో పాల్గొన్నానని చెప్పారు. 4 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు, 3 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరైనట్లు తెలిపారు. మంత్రులు లోకేశ్, భరత్... 33 మీటింగ్స్ లో పాల్గొన్నారని చంద్రబాబు చెప్పారు.

అలాగే లోకేశ్ 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారని తెలిపారు. కాంగ్రెస్ సెషన్ లో ఎనర్జీ, ఏఐ గురించి చర్చించామన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలిసి అడ్రస్ చేశామని తెలిపారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఏపీని పెట్రో కెమికల్ హబ్ గా తయారుచేసే అంశంపై చర్చించామన్నారు. ఏపీకి విశాలమైన సముద్రతీరం ఉంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై దృష్టి పెట్టామని సీఎం తెలిపారు.

**పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ**

రాబోయే రోజుల్లో ఏపీకి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఈసారి దావోస్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫామింగ్, ఏఐ, డీప్ టెక్ గురించే అందరూ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఒక చోట కలిసే కేంద్రం దావోస్. సివిల్ ఏవియేషన్ జ్యూరిక్, పెట్రోలియమ్ గ్యాస్ మలేషియన్ కంపెనీ, డీపీ వరల్డ్, ఏపీ మోలార్, మెరెస్క్, డెమెన్ హోల్డింగ్ బీవీ, గ్లోబల్ హెడ్, వాల్ మార్ట్ , పెప్సికో వంటి కంపెనీల ప్రతినిధులను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. అమరావతిలో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను వివరించాము.

రూ. 96 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. అనకాపల్లి దగ్గర రూ. 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. అలాగే రూ. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. కాకినాడ కేంద్రంగా గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతోన్నాము. గ్రీన్ ఎనర్జీలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాము. సీఐఐ, ఐఎండీ సహకారంతో అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాము.




సింగపూర్ లో బిజినెస్ స్కూల్ లో ఐఎండీ బెస్ట్ యూనివర్సిటీ, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థలను వారే మన అమరావతికి తీసుకొస్తారు. న్యాచురల్ ఫామింగ్ లో ఏపీ దేశానికే నమూనాగా తయారుచేయాలని ప్రణాళిక సిద్ధం చేశామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

**ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్**

భవిష్యత్ లో మనదేశానికి ప్రపంచ వ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. యువత మనకు అదనపు బలం. జీడీపీ వృద్ధిరేటులోనూ మన దేశం సుదీర్ఘ కాలం అగ్రస్థానంలో నిలవబోతోంది. ఆనాడు హైటెక్ సిటీని 14 నెలల్లో కట్టాము. నేటికీ ఐటీ అంటే హైటెక్ సిటీనే. సైబరాబాద్ నగరాన్నే నిర్మించాం. ఆనాడు మేము మీడియా సిటీ మొదలుపెడితే మీరు హైటెక్ సిటీ నిర్మించారని దుబాయ్ లో కొందరు పారిశ్రామిక వేత్తలు గుర్తుచేశారు. 1995 ఐటీ... 2025లో ఏఐ అని నేను దావోస్ లో చెప్పాను. ఆనాడు నేను ప్రపంచమంతా తిరిగి ఐటీ గురించి చెప్పి హైదరాబాద్ కు కంపెనీలు తీసుకొచ్చాను. హైస్కూళ్లు లేని రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. దీని వల్ల చదువుకున్న యువత వచ్చారు. అవకాశాలు వచ్చాయి. ఐటీలో శిక్షణ ఇస్తూనే ఇంగ్లీషులోనూ శిక్షణ ఇప్పించాము. ఉద్యోగం అడగటం కాదు... ఉద్యోగం ఇచ్చే స్థాయికి రావాలని నేను ఆనాడు మన వాళ్లకు చెప్పాను. నేను జ్యూరిచ్ కి వెళ్లినప్పుడు 12 దేశాల నుంచి 600 మంది తెలుగువారు వచ్చారు. వారిలో 30 శాతం పారిశ్రామికవేత్తలే. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం మన తెలుగువారికే వస్తోంది. అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు కాగా మన వారిది లక్షా 20 వేల డాలర్లు. మన తెలుగు అమెరికాలో 12వ భాష. 100 దేశాల్లో తెలుగువారు ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో అన్ని దేశాల్లో మనవారే ఉంటారు.

2047నాటికి వెల్త్ లో మన దేశం అగ్రభాగంలో నిలవనుంది. అందులో 30 శాతం మన తెలుగువారే ఉంటారు. సాధారణమైన వ్యక్తులను అసాధారణమైన వ్యక్తులుగా తయారుచేసేందుకు నేను ప్రయత్నిస్తున్నాను. ప్రపంచానికి సేవలందించే హబ్ గా ఇండియా తయారుకాబోతోంది. విజయవాడలో కూర్చునే గ్లోబల్ స్థాయిలో పనిచేసే రోజులు రాబోతున్నాయి. నేను విదేశాల్లో ఉన్న మన తెలుగువారికి ఒకటే చెప్పాను. అక్కడే ఉండి పనిచేస్తూ స్వదేశానికీ సేవలు చేయాలని చెప్పాను. గ్రామాల్లో విప్లవం మొదలైంది. విదేశాల్లో ఉంటున్న పిల్లలు సొంతూరు వస్తే ఉండటానికి మంచి ఇళ్లు కడుతున్నారు.

**విధ్వంసం నుంచి వికాశం వరకూ**

ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి 7 నెలల్లో ఊహించని ప్రగతి సాధించాము. మన రాష్ట్రాన్ని పెట్రో హబ్ గా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము. మ్యానుఫ్యాక్చరింగ్ లో గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచాల్సి ఉంది. ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. దావోస్ లో గూగుల్ హెడ్ తో మాట్లాడాము. అలాగే టీసీఎస్ రాకతో విశాఖలో ఐటీ విప్లవం వస్తుంది. 10 వేలమందికి ఉద్యోగ, ఉపాధి లభించనుంది. కేంద్ర సహకారంతో రాష్ట్రం ముందుకెళ్తోంది. అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. రైల్వే జోన్ కు ప్రధాని శంకుస్థాపన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 13,500 కోట్ల ప్యాకేజీని కేంద్రం ఇచ్చింది. 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళు_న్నాము. 2025-26లో జీఎస్ డీపీ 15 శాతం వృద్ధి చెందితే రాష్ట్ర సంపద రూ. 18.47 లక్షల కోట్లకు చేరుతుంది. సామాన్యుల ఆదాయం పెంచి, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ముందుకుపోతున్నాము. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివృద్ధికి పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా పాలన అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

**వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?**

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు తమను విమర్శిస్తున్నారని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా అని ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని చంద్రబాబు తెలిపారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉందన్నారు. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారని సీఎం గుర్తు చేశారు. కానీ వారి మీద కేసులు పెట్టి వేధించారని దుయ్యబట్టారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గిరిపుత్రులకు ఇక 'డోలి' కష్టాలుండవు

-మొదటిపేజీ తరువాయి

71 రహదారుల నిర్మాణం కోసం రూ.246.16 కోట్లు మంజూరు చేస్తూ రెండ్రోజుల కిందట (గురువారం) ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటాగా రూ.146 కోట్లు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటాగా రూ.100 కోట్లు ఖర్చుచేయనున్నాయి.

**రూ. 275 కోట్లు మంజూరు:**

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.275 కోట్లను మంజూరు చేస్తే అందులో అల్లూరి జిల్లాలోని పీవీటీజీ గ్రామాల రహదారి కోసమే రూ.246 కోట్లు కేటాయించడం విశేషం.

పెద్ద ఎత్తున నిధులు : అరకు, అనంతగిరి, కొయ్యూరు, డుంబ్రిగుడ, ముంచంగిపుట్టు, గూడెంకొత్తవీధి, చింతపల్లి, పెదబయలు మండలాల పరిధిలోని మారుమూల రహదారులను ఈ నిధులతో అభివృద్ధి చేయనున్నారు. ఈ రోడ్ల పనులన్నీ కూడా ఈ ఆర్థిక సంవత్సరంలోనే మొదలు కావాల్సి ఉంది. ఈ రహదారుల నిర్మాణం పూర్తయిన తర్వాత అయిదేళ్ల పాటు నిర్వహించేందుకు మరో రూ.16.77 కోట్లు వెచ్చించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాన్ని డోలీరహితంగా మార్చుతామని ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకే పెద్దఎత్తున రోడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటుంది. ఇటీవలే పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.33 కోట్లతో ఆరు రోడ్ల నిర్మణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఆయా పనులన్నింటికీ ఇటీవలే టెండర్లు పిలిచి కార్యరూపంలోకి తీసుకొస్తున్నారు.



**పవన్ కల్యాణ్ పర్యటన ఫలితం:**

గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు స్వస్తి పలికేందుకే రహదారుల నిర్మాణం చేపట్టామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇటీవల అల్లూరి జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్ పలు రోడ్ల నిర్మాణానికి, పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గిరిజనులకు కష్టాల్లో తోడుగా ఉన్నామని చెప్పటానికే మన్యం జిల్లాలో పర్యటిస్తున్నానని పవన్ చెప్పారు. మెత్తం 100 కి.మీ మేర 120 రోడ్లకు పవన్ శంకుస్థాపన చేశారు. డోలీ మోతలు లేని రాష్ట్రం దిశగా ముందుకెళ్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు. ఇదిలాఉంటే, ఇన్నాళ్ళూ తమ ప్రయాణ కష్టాలను పట్టించుకోకుండా ఎన్నో ప్రభుత్వాలు వచ్చిపోయాయని.. కూటమి సర్కారు పాలన మాత్రం తమను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు అహరహం పనిచేస్తుందని గిరిజనులు మెచ్చుకుంటున్నారు. డోలి ప్రయాణ కష్టాలను కళ్ళారా చూసేందుకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ పాలిట దేవుడిగా మన్యం జనం కీర్తించడం విశేషం.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

**తిరుపతి :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, 17 సం.లు నిండిన ప్రాస్పెక్టివ్ వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటర్ తప్పక వినియోగించుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి మౌర్య , జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్, విసి సంయుక్తంగా పేర్కొన్నారు.

శనివారం ఉదయం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 పురస్కరించుకుని స్థానిక తిరుపతి ఆర్డీఓ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత, సీనియర్ సిటిజన్స్, ప్రజలు తదితరులతో కలిసి ర్యాలీని జెండా ఊపి నగర పాలక సంస్థ కమిషనర్ మరియు జెసి ప్రారంభించగా, ర్యాలీ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని సిల్వర్ జూబ్లీ ఆడిటోరియం వరకు కొనసాగింది.అనంతరం ఆడిటోరియం నందు జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 కార్యక్రమాన్ని ఆహుతులు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమా గారితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఓటర్ల ప్రతిజ్ఞ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మాట్లాడుతూ 145 కోట్లు మంది జనాభా 2024 నాటికి ఉన్నారని, 99.1 కోట్ల మంది ఓటు హక్కు కలిగి ఉన్నారనీ, ఇంకనూ చాలా మంది ఓటరుగా నమోదు కావాల్సి ఉందని, ఓటర్లు తమ హక్కును చాలా మంది వియోగించుకోవడం లేదని, తప్పక వినియోగించుకోవాలని అన్నారు. గత సంవత్సరం థీమ్ కొనసాగింపుగా "నథింగ్ లైక్ ఓటింగ్... ఐ ఓటు ఫర్ ష్యూర్" (ఔనీబిష్ట్రతినిణ శ్రీతిఎివ లనీబితినిణ... ఎ లనీబివ టనీతీ బబీతీవ) అనే నినాదం ఈ సంవత్సరం కొనసాగుతుందని అన్నారు. ఓటు వేయడం ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకొని మన భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని అన్నారు. 17 సంవత్సరాలు నిండిన వారు జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ నందు మీరు ఆన్లైన్ నందు కానీ, బి ఎల్వో ద్వారా గానీ అప్లై చేసుకొని ఓటరుగా నమోదు కావాలని ప్రాస్పెక్టివ్ ఓటర్లను కోరారు. ఓటు వేయకుండా మిగిలి ఉన్న వారిని, ప్రాస్పెక్టీవ్ ఓటర్లను చైతన్య పరచడానికి, అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలన్న లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం కూడా 18, 19 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కొరకు ప్రోత్సహిస్తుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఫారం 6 ద్వారా ఓటర్ గా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈవియం లు ట్యాంపరింగ్ కు అవకాశం లేదని, ఇది ఎంతో భద్రమైన, నమ్మకమైన వ్యవస్థ అని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరణకు వచ్చే సిబ్బందికి అందించడం ద్వారా పరిసరాల పరిశుభ్రత మెరుగవడమే కాకుండా చెత్త నుండి ఆదాయం కూడా వస్తుందని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు తమ తల్లి దండ్రులకు తెలిపి అందరూ స్వచ్ఛ తిరుపతికి సహకరించాలని వారు కోరారు. జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానికి ముందు 10 శాతం మందికి మాత్రమే తమ నాయకులను ఎన్నిక చేసుకునే అవకాశం ఉండేదని, స్వాతంత్ర్య అనంతరం 1950 లో భారత ఎన్నికల సంఘం ఏర్పాటు అయిందని, 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జనవరి 25 న జాతీయ ఓటర్ దినోత్సవం క్రమం తప్పకుండా జరువుకుంటున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు పై బడిన అందరూ ఓటు హక్కు పొంది వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల అన్నింటి కంటే ముఖ్యమైనది ఓటు హక్కుని, కులం మతం, వర్గం, ధనిక పేద వర్గాల తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ 18 సం. నిండిన వారికి ఓటు హక్కు కల్పించి తమ నాయకుడిని ఎన్నుకునే అవకాశం కల్పించడం జరిగిందనీ తెలిపారు. ఓటరుగా నమోదు అయిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు.

## రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రాజీనామా

-మొదటిపేజీ తరువాయి

విజయసాయి వివరించారు. పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తానని విజయసాయరెడ్డి చెప్పారు. భవిష్యత్‌లో రాజకీయాల గురించి మాట్లాడనన్నారు. తన పిల్లల సాక్షిగా కాకినాడ పోర్ట్ వ్యవహారంతో ఏం సంబంధ లేదన్నారు.ఏపీ రాజకీయాల్లో సంచలనం రేపుతోంది విజయసాయిరెడ్డి ఆకస్మిక నిర్ణయం. ఇక, వ్యవసాయం చేసుకుంటానని చెప్పడం సంచలనం రేపుతోంది. అప్పుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి.. ఆ తర్వాత జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉండి.. వైసీపీలో కీలకంగా వ్యవహరించిన విజయసాయిరెడ్డి.. ఇప్పుడు అస్త్రసన్యాసం చేయడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబుతో తనకు విభేదాలు లేవనడం.. పవన్ కల్యాణ్‌తో చిరకాల స్నేహం ఉందనడం.. ముఖ్యంగా తన ప్రోత్సహించారంటూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ధన్యవాదాలు చెప్పడం ఆసక్తి రేపుతోంది.మరోవైపు విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి కోరారు విజయసాయిరెడ్డి. ఫిబ్రవరి 10 నుంచి మార్చి 10 వరకు నార్వే, ఫ్రాన్స్ వెళ్లేందుకు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. అయితే కౌంటర్ దాఖలుకు సమయం కోరింది సీబీఐ. విచారణ ఈనెల 27కి వాయిదా వేసింది సీబీఐ కోర్టు.నాలుగు దశాబ్దాలుగా తనను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నానంటూ శుక్రవారం సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులో విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. రెండుసార్లు తనకు రాజ్యసభ ఎంపీగా అవకాశం ఇచ్చిన వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌కు, వైఎస్ భారతికి సదా కృతజ్ఞుడిని అంటూ ఆ పోస్టులో తెలిపారు సాయిరెడ్డి. జగన్‌కు మంచి జరగాలని కోరుకుంటున్నానన్నారు ఆయన.ఇక గత తొమ్మిదేళ్లుగా తనను ప్రోత్సహించిన ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు తెలిపారు విజయసాయి. టీడీపీతో తాను రాజకీయంగా విభేదించానని, వ్యక్తిగతంగా చంద్రబాబుతో తనకు విభేదాలు లేవన్నారు ఆయన. పవన్ కల్యాణ్‌తో తనకు చిరకాల స్నేహం ఉందని, భవిష్యత్తులో వ్యవసాయం చేసుకుంటానని విజయసాయి రెడ్డి తెలిపారు. తన రాజకీయ ప్రయాణంలో సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు విజయసాయి.2023లో రెండోసారి రాజ్యసభకు విజయసాయిరెడ్డి ఎన్నికయ్యారు. అంటే 2028వరకు ఆయన పదవీకాలం ఉంది. అయినప్పటికీ అనూహ్యంగా రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. 2006 నుంచి 2010 వరకు టీటీడీ బోర్డు సభ్యుడిగా కొనసాగారు. వైఎస్ఆర్ మరణం తర్వాత జగన్ జైలులో ఉన్న సమయంలోనూ వైసీపీకి అండగా ఉన్నారు. 2014లో వైసీపీ ఓడిపోయినా.. 2016లో రాజ్యసభకు జగన్ అవకాశం కల్పించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ 151 సీట్లు గెలవడంలో విజయసాయిరెడ్డి పాత్ర కూడా కీలకం. పార్లమెంటు సభ్యునిగా అనేక స్టాండింగ్ కమిటీల్లో ఆయన పనిచేశారు. పార్లమెంట్‌లో 30 ప్రైవేట్ మెంబర్ బిల్లులను ప్రవేశపెట్టారు.ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి నెల్లూరు, బాపట్ల, నరసరావుపేట జిల్లాలకు వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్తగా విజయసాయి రెడ్డి పనిచేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఉత్తరాంధ్ర పార్టీ ఇన్‌ఛార్జ్‌గా కూడా పనిచేశారు. వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు గతంలో విజయసాయిరెడ్డి ఆసక్తి చూపారు. అయితే జగన్ మోహన్ రెడ్డి ఆయనను ఎంపీగా రాజ్యసభకు నామినేట్ చేశారు. మొన్నటి ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి.. ఆ తర్వాత జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉండి.. వైసీపీలో కీలకంగా వ్యవహరించిన విజయసాయిరెడ్డి.. ఇప్పుడు అస్త్రసన్యాసం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## విజయసాయి రెడ్డికి గొడ్డలి కలలోకి వచ్చిందేమో..




-మొదటిపేజీ తరువాయి

పిల్లలను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదేనని.. దీన్ని ఎవరో గుర్తుచేయాల్సిన అవసరం లేదని అన్నారు. వైసీపీ ట్విట్టర్ (ఎక్స్)లో చేసిన పోస్టుల్లో 80 శాతం అవాస్తవాలే అని పేర్కొన్నారు. గత ఐదేళ్లు అబద్ధాలతో గడిపేశారని.. ఇప్పుడు కూడా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని.. తప్పు చేసిన వాళ్లకు కచ్చితంగా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్ దావోస్ పర్యటనకు వెళ్లి.. రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేదని వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలపైనా వంగలపూడి అనిత స్పందించారు. గత ఐదేళ్లలో దావోస్‌లో నాలుగుసార్లు సమ్మిట్ జరిగితే ఒక్కసారి మాత్రమే వెళ్లొచ్చారని జగన్‌ను విమర్శించారు. తిరునాళ్లలో తప్పిపోయిన పిల్లాడిలా బిత్తర చూపులు చూస్తూ.. ఇట్స్ లెంగ్త్ క్వశ్చన్ అని అన్నారని చెప్పారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది కాబట్టే.. పెట్టుబడులు రావడం లేదని మాజీ మంత్రి రోజా చేసిన విమర్శలపైనా ఆమె స్పందించారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తే.. వైసీపీ వాళ్లు ఈ 7 నెలల్లో రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి ఉండేది కాదని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, పెట్టుబడులు రావడం లేదంటూ మాజీ మంత్రి రోజా చేసిన విమర్శలపైనా అనిత ఘాటుగా స్పందించారు.

## వివేకా హత్యలో నిజం చెప్పారు..

-మొదటిపేజీ తరువాయి




తన బిడ్డల విషయంలో అబద్ధాలు చెప్పిన వ్యక్తి విజయసాయి రెడ్డి అని పేర్కొన్నారు. ఇలాంటి జగన్ సన్నిహితుడు రాజీనామా చేశారంటే అతి చిన్న విషయం కాదని అన్నారు. దీనిపై వైసీపీ, వైఎస్ అభిమానులు ఆలోచన చేయాలని సూచించారు.

విజయసాయిరెడ్డిని జగన్ ఎందుకు వదిలేశారని షర్మిల ప్రశ్నించారు. జగన్ రెడ్డి సన్నిహితులు ఒక్కొక్కరుగా ఎందుకు బయటకు వెళ్తున్నారని అడిగారు. ప్రాణం పెట్టిన వాళ్లు ఎందుకు జగన్‌ను వీడుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. నాయకుడిగా జగన్ విశ్వసనీయతను కోల్పోయారని ఆరోపించారు. నాయకుడిగా ప్రజలను, నమ్ముకున్న వాళ్లను జగన్ మోసం చేశారని, తనకు ఉన్న వాళ్లను కాపాడుకోలేకపోతున్నారని అన్నారు.

విజయసాయిరెడ్డి చాలా విషయాలను దాస్తున్నారని వైఎస్ షర్మిల అన్నారు. గతంలో ఆయన చెప్పినవన్నీ అబద్ధాలని తెలుసునని చెప్పారు. వైఎస్ వివేకా హత్య విషయంలో నిజం చెప్పినందుకు సంతోషం.. మిగతా విషయాలను కూడా బయటపెట్టాలని డిమాండ్‌చేశారు.

విజయసాయిరెడ్డి వైసీపీని వీడటం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. వీసా రెడ్డి వంటి నాయకులే జగన్ ను వదిలేస్తున్నారంటే... పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. నాయకుడిగా జగన్ ఓడిపోయారని అన్నారు. విశ్వసనీయతను కోల్పోయిన నాయకుడు జగన్ అని అన్నారు.

ఇక వైఎస్ జగన్ ను బీజేపీకి దత్త పుత్రుడిగా షర్మిల అభివర్ణించారు. జగన్ తనను తాను కాపాడుకోవడానికి విజయసాయిరెడ్డిని బీజేపీకి పంపాడు అని చెప్పుకొచ్చారు. ఇన్నాళ్లు విజయసాయిరెడ్డిని పక్కన పెట్టుకొని బీజేపీకి అనుకూలంగా ఉన్నాడు. జగన్ విశ్వసనీయత కోల్పోయాడు కాబట్టే విజయసాయి రెడ్డి వెళ్లిపోయాడు అని షర్మిల ఆరోపించారు.

"విజయసాయిరెడ్డి బయటకు వచ్చాడు.. నిజాలు చెప్పాలి. మీరు చెప్పినవన్నీ అబద్ధాలు అని మీకు తెలుసు. వివేకా హత్య విషయంలో నిజం చెప్పినందుకు సంతోషం. మిగిలిన విషయాలు కూడా బయట పెట్టండి" అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# షణ్ముఖ వెలుగు దినపత్రిక దినదిన ప్రవర్ధమానంగా ఎదగాలి


## ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)

షణ్ముఖ వెలుగు దినపత్రిక దినదిన ప్రవర్ధమానంగా ఎదగాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణలు అన్నారు. శనివారం షణ్ముఖ వెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో ప్రచురితమైన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారి కార్యాలయాల్లో వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ షణ్ముఖ వెలుగు దినపత్రిక అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిందన్నారు. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కీలకంగా నిలుస్తుందని చెప్పారు. భవిష్యత్‌లో పత్రిక మరింత అభివృద్ధి చెంది ప్రధాన పత్రికల సరసన చేరాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మీడియానే కీలక పాత్ర అన్నారు. అయితే మీడియా ప్రజలకు మంచి తెలియజేయడం కంటే చెడు చేయడంలోనే కీలకంగా నిలుస్తుందని చెప్పారు. అలాంటి వాటికి భిన్నంగా ప్రకాశం జిల్లా కేంద్రంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచురితమవుతున్న షణ్ముఖ వెలుగు ప్రతి అక్షరం ప్రజాపక్షంగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల కన్నీళ్ళను, కేరింతలను బేరీజు వేసుకుంటూ ప్రజాపక్షంగా ఉంటుందన్నారు. భవిష్యత్‌లో షణ్ముఖ వెలుగు దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలన్నారు. మంచి చేసే వారికి బాసటగా నిలుస్తూ చెడు చేసే వారికి ముచ్చెమటలు పట్టించే విధంగా యాజమాన్యం పత్రికను మరింత నాణ్యమైనదిగా ప్రజల్లోకి తీసుకురావాలన్నారు. అనంతరం నాగులుప్పలపాడు ఎస్ఐ బి శ్రీకాంత్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి షణ్ముఖ వెలుగు దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, 21వ డివిజన్ యూనిటీ ఇన్‌ఛార్జి గొల్లపూడి బాబురావు, బొడ్డు శ్రీనివాసరావు, షేక్ కాలేషా, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు. (తరువాయి 4లో...)



# జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు 2024

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు 2024 లభించింది. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ. కె.విజయానంద్ చేతులమీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ ఈ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా ఉత్తమ పనితీరు కనపరిచినందుకు ఒంగోలు ఆర్డిఓ కే లక్ష్మీ ప్రసన్న, దర్శి తహసిల్దార్ ఎం శ్రావణ్ కుమార్‌లకు కూడా అవార్డులు లభించాయి. అవార్డు గ్రహీతలను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు అభినందించారు. అవార్డు అందుకున్న కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్‌కు జిల్లా అధికార యంత్రాంగం అభినందనలు తెలిపింది.




# ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం అవార్డు అందుకున్న ప్రకాశం జిల్లా ఐటి కోర్ ఇన్స్‌పెక్టర్ వి సూర్యనారాయణ

### ఐటి కోర్ సీఐను అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)




2024 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రకాశం జిల్లాలో సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేందుకు ఎలక్షన్ సెల్‌లో విధులు నిర్వహిస్తూ ఎన్నికలకు సంబంధించిన బందోబస్తు స్కీమ్‌ను ఏర్పాటు చేయటంలో ప్రకాశం జిల్లా ఐటి కోర్ ఇన్స్‌పెక్టర్ వి సూర్యనారాయణ "ఎక్సలెన్స్ ఇన్ కండక్టింగ్ ఎలక్షన్స్, సెక్యూరిటీ మేనేజ్మెంట్"అవార్డును శనివారం విజయవాడ నందు జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో (తరువాయి 4లో...)

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను, పోలీసు పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)




జనవరి 26న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ బలగాలు, హోమ్ గార్డ్ ,ఎన్‌సీసీ విభాగాలు నుంచి 7 ప్లాటూన్‌లు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు పెరేడ్ కమాండర్‌గా నిర్వహించిన కవాత్ రిహార్సల్‌ను శనివారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పరిశీలించారు. రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల పరేడ్ ను కూడా పరిశీలించి కవాత్‌ను నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళుకువలు సూచించారు. తీవ్రవాదులు, అతివాదులు, ముఖ్యమైన ప్రజాప్రతినిధులను ,విఐపిలను ఏదైన ప్రాంతంలోని రూంలో బంధించినప్పుడు మన పోలీస్ స్పాట్ కమాండోలు రంగంలోకి దిగి సురక్షితంగా ప్రముఖలను ఎలా






కాపాడుతారో డెమో ద్వారా ప్రదర్శించారు. జిల్లా ఎస్పీ స్పాట్ టీంకు పలు సూచనలు తెలియచేసి, రేపు ఇంకా అద్భుతంగా ప్రదర్శించాలన్నారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు కానున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, మంచినీటి సదుపాయం, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచలను తెలియచేసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రకాశం పోలీస్ పరేడ్ ద్వారా ప్రకాశం ఖ్యాతిని చాటి చెప్పాలన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ పరేడ్ లో మహిళా, హోమ్ గార్డ్ , ఎన్‌సీసీ ప్లాటూన్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణతంత్ర వేడుకలకు (తరువాయి 4లో...)

# అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)

అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని. ప్రతి ఒక్క ఓటర్ తన హక్కు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. "జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని" పురస్కరించుకుని శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో ఓటింగే అతి పెద్ద పండుగ అని అన్నారు. ఓటర్లందరూ నిష్పక్షపాతంగా తమ హక్కును వినియోగించుకోవాలని అయన పిలుపునిచ్చారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో పోలింగ్ శాతం పరంగా మన జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని గుర్తు చేసారు. పట్టణ ప్రాంత ఓటర్లు కూడా మరింత చురుకుగా ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా సీనియర్ ఓటర్లను జాయింట్ కలెక్టరు సన్మానించారు. తొలిసారి ఓటర్లుగా నమోదైన వారికి గుర్తింపు కార్డులను అందించారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేసారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడేలా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు ప్రతిజ్ఞ చేయించారు. తొలుత డిల్లీ నుంచి (తరువాయి 4లో...)



## అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలి







చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఇచ్చిన సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వీక్షించారు. ఓటర్లలో అవగాహన పెంచేలా ఏర్పాటు చేసింగ్ ఫ్లెక్సీ పై జాయింట్ కలెక్టరు. ఇతర అధికారులు సంతకాలు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఆర్వో బి. చిన ఓబులేసు, డీపీవో వెంకట నాయుడు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్ధ సారధి, డీఆర్డీఏ, మెప్మాపీడీ రవి కుమార్, ఆర్ఐవో సైమన్ విక్టర్, డీఈవో కిరణ్ కుమార్, ఒంగోలు కమిషనర్ వేంకటేశ్వర రావు, ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎం నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.







## షణ్ముఖ వెలుగు దినపత్రిక దినదిన ప్రవర్ధమానంగా ఎదగాలి

## ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం అవార్డు అందుకున్న ప్రకాశం జిల్లా ఐటి కోర్ ఇన్స్పెక్టర్ వి సూర్యనారాయణ





రాష్ట్ర సిఎస్ కె విజయానంద్ చేతుల మీదగా రూ.15,000 నగదు, మెమెంటో, ప్రశంసా పత్రం అందుకున్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసే విధంగా బందోబస్తుకు సంబందించిన స్కీమ్‌ను ఉన్న సిబ్బందితో ఎక్కడ ఇబ్బంది లేకుండా బాగా ఏర్పాటు చేయటం జరిగింది. "ఎక్సలెన్స్ ఇన్ కండక్టింగ్ ఎలక్షన్స్, సెక్యూరిటీ మేనేజ్మెంట్" అవార్డు అందుకున్న ఐటి కోర్ సిఐను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

హాజరయ్యే ముఖ్యఅతిధులు, ప్రజానీకానికి దేశ ఉన్నతిని చాటేలా పోలీస్ పరేడ్ సాగాలన్నారు. గణతంత్ర దినోత్సవం నాడు మరింత ఉత్సాహంగా కవాతు ప్రదర్శన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు టౌన్ సిఐలు నాగరాజు, శ్రీనివాసరావు, అజయ్ కుమార్, పాండు రంగారావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





## భావితరాలకు స్ఫూర్తి ప్రధాత

**- ఆలూరు వెంకట రమణారావు -ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

**ఆలూరు వెంకట రమణారావు కాంస్య విగ్రహానికి దామచర్ల ఘన నివాళులు**

**అలరించిన సంగీత గేయ ధార**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాత వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకట రమణారావు ధార్మిక ఆధ్యాత్మిక సామాజిక సేవా రంగాలకు అందించిన సేవలు చిరస్మరణీయమైనవని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శనివారం శ్రీగిరి ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆలూరు వెంకట రమణారావు కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో దామచర్ల ముఖ్య అతిథిగా పాల్గొని రమణారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఒంగోలు కొండపై వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మించడం ద్వారా రమణారావు శాశ్వతమైన కీర్తిని సంపాదించుకున్నారని వివరించారు. రమణారావు చేసిన సేవలను భావి తరాలకు తెలియ చెప్పే లక్ష్యంతో రమణారావు కాంస్య విగ్రహాన్ని శ్రీగిరి దేవస్థాన ధర్మకర్తలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. శ్రీగిరి దేవస్థానానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని దామచర్ల హామీ ఇచ్చారు. ఆలూరు వెంకట రమణారావు సంస్మరణ సభకు ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలూరు జై శంకర్ నేతృత్వం వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝూన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారిలతో పాటు ఉమ్మడి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కె జి శంకర్, ఏపీ పోలీస్ విశ్రాంత ఇన్స్పెక్టర్ జనరల్ జి సూర్య ప్రకాశరావు, ఐ మల్లికార్జునరావు, ఎస్ సాయి బాబా, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఆలూరు వెంకట రమణరావుతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. శ్రీగిరి ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఆలూరు వెంకటరమణారావు స్మారక విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పలు రంగాల ప్రముఖులు హాజరయ్యారు.








**శ్రీనిధి..దీప్తి అందించిన మధుర గానం :** సాయంత్రం ఆలూరు సీతారామమ్మ పేరిట ఏర్పాటైన వకుళారాధన కార్యక్రమం మాతృమూర్తి ప్రాధాన్యతను చాటి చెప్పింది. డాక్టర్ వి బి సాయి కృష్ణ యాచేంద్ర సంగీత గేయధార కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది. డాక్టర్ రామచంద్రుని రమేష్ కృష్ణ, డివిఎం సత్యనారాయణ, పుట్టంరాజు శ్రీ రామచంద్రమూర్తి, పొన్నూరు వెంకట శ్రీనివాసులు, భాగీ కృష్ణమూర్తి, పృచ్ఛకులుగా వ్యవహరించారు. ఎస్ కె బాబు, కే శ్రీనివాస్ వాద్య సహకారం అందించారు. శ్రీ గిరి దేవస్థానం నిర్వాహకులు సంగీత గేయధార సృష్టికర్త, ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ విబి సాయి కృష్ణ యాచేంద్రతో పాటు పృచ్ఛకులను ఘనంగా సన్మానించారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలులో వైఫల్యం

**సూపర్ ఫ్లాప్ సంక్షేమ పథకాలను అమలులో మొద్దు నిద్రపోతున్న ఎన్డీఏ కూటమి**

**తాళిబజావ్ పేరుతో కాంగ్రెస్ వినూత్న నిరసన**

**డిసిసి అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా ఇన్చార్జి సత్తేంద్ర బాబు**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

ఎన్డీఏ కూటమి ఏర్పడి పాలన ప్రారంభించి 7 నెలలు దాటిన సూపర్ సిక్స్ పథకాలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వైఫల్యం చెందిందని, కుంటి సాకులతో, మోసపు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద వినూత్నంగా చేపట్టిన తాళిబజావు నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌతు సత్తేంద్ర బాబులు రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రజలకు తమ ప్రచారంలో వైకుంఠ స్వర్గం చూపించారని, తీరా అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా చెప్పిన ఏ ఒక్క పథకాన్ని అమలు పరచకుండా మేన మేషా లెక్కే యడం సమంజసం కాదని వారు తీవ్రంగా విమర్శించారు. తల్లికి వందనం, 20 లక్షల ఉద్యోగాలు, 3000 నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20వేల రూపాయల రైతుకి రైతు భరోసా, మహిళలకి ప్రతినెల 1500 బ్యాంక్ అకౌంట్ లో జమ లాంటి సంక్షేమ పథకాలను సూపర్ సిక్స్ పేరుతో అమలు చేస్తామని ఎన్నికల ముందు గొప్ప గొప్ప మాటలు చెప్పి ఎన్నికల తర్వాత ఆ ఊసే ఎత్తక పోవడం దుర్మార్గమని సూపర్ సిక్స్ కాస్త సూపర్ ఫ్లాప్ గా మారిపోయిందని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజాపక్షంగా ముందుండి పోరాడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మిక సంఘ అధ్యక్షుడు కైపు వెంకటకృష్ణారెడ్డి, ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త, ఐవైసీ కార్యదర్శి బీఆర్ గౌస్ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజయ్ రాజ్, వద్దండి మల్లికార్జునరావు, బొద్దు సతీష్, ఉంగరాల శ్రీనివాసరావు, గోరంట్ల కోటేశ్వరరావు, సుదర్శన్ రవి, కాకర్లపూడి వేణు, ఏమని కోటేశ్వరరావు, దాసరి రవి, మార్కాపూర్ నియోజకవర్గ నాయకులు ఇమ్మానియేల్, వరప్రసాద్ బాబు, షేక్ బాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్స్ డే



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 25)**

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీ ఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ఓటర్స్ డే సందర్భంగా విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యత వివరించటం జరిగింది. అనంతరం అందరూ ఓటర్స్ డే ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఉలవపాడు 3 వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో కొలతలు ఎలా వేస్తారు

**మాజీ ఎమ్మెల్యే దీవి శివరాం**



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 25)**

కందుకూరు ఎమ్మార్వో ఆఫీస్‌లో పెట్రోల్ బంకు పెట్టేందుకు ఐఓసీ కంపెనీ దగ్గర నుండి అనధికారకంగా థర్డ్ పార్ట్ వ్యక్తులను ఎమ్మార్వో ప్రాంగణంలో కొలతలు వేస్తుంటే మాజీ ఎమ్మెల్యే దీవి శివరాం అడ్డుకున్నారు. ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణం అనధికారకంగా ఎలా కొలతలేస్తావని ఐఓసీ కంపెనీ తరపు నుండి వచ్చిన థర్డ్ పార్టీ వ్యక్తులను ఆయన నిలదీశారు.

## వెలుగు కార్యాలయంలో విధాన్ సే సమాధాన్




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 25)**

స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం విధాన్ సే సమాధాన్ ఏపిఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కందుకూరు కోర్ట్ అధికారి సంధ్యారాణి మహిళా చట్టాల గురించి డ్వాక్రా మహిళలకు వివరించారు. ఏపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ పాత బాకీలను వెంటనే రికవర్ చేయాలని ప్రతినెల వివో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు అనంతరం వెలుగు కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటేరు ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు మధు కుమారి, సీసీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు పాగళ్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు పాగళ్ల ప్రకాష్ సంస్మరణ కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పాల్గొన్నారు. గుంటూరు జిల్లా డోకిపర్రు గ్రామంలో ఈ నెల 25వ తేదీన మధ్యాహ్నం మరణించిన దళిత నాయకుడు పగల ప్రకాష్ కుమారుడు పాగళ్ల రాజ్ కుమార్‌కు తన చదువు కొనసాగింపు కోసం రూ.25,000లు ఆర్థిక సహకారాన్ని దళిత నేత నీలం నాగేంద్రరావు అందించారు. ఈ కార్యక్రమంలో డి బి ఎఫ్ నాయకులు, న్యాయవాది దుర్గ, మునయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకం

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సూచించారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీసు గ్రౌండ్ నందు జిల్లా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బంది చేత "ఓటర్స్ డే" ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత్‌లో జనవరి 25వ తేదీకి ఒక ప్రత్యేకత ఉందని ఈ రోజు దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామని, దేశంలో 1950 జనవరి 25న ఎన్నికల కమిషన్ ను ఏర్పాటు చేసిన సందర్భంగా నేషనల్ ఓటర్స్ డేను నిర్వహిస్తున్నమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశమని, ఈ రోజున వారికి ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, 18 ఏళ్లు నిండిన యువతీ,యువకులను నూతన ఓటరుగా నమోదు చేయుట ద్వారా వారిని ప్రజాస్వామ్యంలో భాగస్వాములను చేయటమన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో ఓటు ఎంతో పవిత్రమైనదని, తమ ఓటు హక్కుతో దేశ భవితవ్యాన్ని మార్చగల శక్తి ఓటర్లందరికీ ఉందని, ఓటర్లు ప్రజాస్వామ్య బద్ధమైన పరిపాలన కోసం ప్రజా ఆమోద ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. ఓటు హక్కు ద్వారా ఎంతో పారదర్శకంగా మనల్ని పరిపాలించే నాయకులను ఎన్నుకోగలుగుతున్నామన్నారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచి, ఎలాంటి ప్రలోభాలాకు లొంగకుండా కుల, మత, వర్గ, భాష, ఎటువంటి ఒత్తిడిలకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం,జాతి,కులం,వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు టౌన్ సిఐలు నాగరాజు, శ్రీనివాసరావు, అజయ్ కుమార్, పాండు రంగారావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.







## ఓటర్ల దినోత్సవం పై అవగాహన






**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 25)**

మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తహసీల్దార్ ఇంచార్జి కె కేశవ కిషోర్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం వివరించారు. దేశంలోని పౌరులకు ఓటు పట్ల అవగాహన కల్పించడం,వారు ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం, జాతీయ ఓటర్ల దినోత్సవం దేశంలోని పౌరులను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే లాగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల అవగాహన ర్యాలీ, మానవహారం ప్రతిజ్ఞ నిర్వహించడమైనది. కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ కే కేశవ కిషోర్ కుమార్, ఎంఈఓ 2 యస్ రమణయ్య, విద్యార్థులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 25)**

మండల కేంద్రమైన ఉలవపాడుజి.వి.యస్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడులో శనివారం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఏ ముని శంకర్ స్వామి మాట్లాడుతూ ఓటును సక్రమంగా వినియోగించుట ద్వారా ఎలాంటి ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. ఈ సమావేశం నందు కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సిహెచ్ మాణిక్యరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## 76 ఏళ్ల రాజ్యాంగ స్ఫూర్తి ఇంటింటికీ చేరాల్సిన సమయం

### గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 25)**

భారత రాజ్యాంగంలో ఆమోదం పొంది, అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఇకనైనా ఆ స్ఫూర్తి ఇంటింటికీ చేరాల్సిన సమయం ఆసన్నమైందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాజ్యాంగ వజ్రోత్సవ సందర్భంలో అది పౌరులందరి చేతిపుస్తకంగా మార్చినప్పుడే అనుకున్న లక్ష్యసాధనకు బాటలు పడతాయని అన్నారు. అదే స్ఫూర్తితో రాజ్యాంగానికి అనుగుణంగా, ప్రజాస్వామ్యం, పౌరహక్కుల పరిరక్షణ కేంద్రంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతోందన్నారాయన. శనివారం ఈ మేరకు విడుద ల చేసిన పత్రికాప్రకటనలో వినుకొండ నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. అంబేద్కర్ రాసిన ఆ రాజ్యాంగం ఉండబ ట్టే నియంతలు, అరాచకశక్తులకు ఎదురొడ్డి ప్రజాస్వామ్యం మనగలుగుతోందన్నారు. గడిచిన అయిదేళ్లు రాష్ట్రంలో పరిస్థితులు కూడా అందుకు నిదర్శనంగా తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు లభించి, అందరూ సమానంగా జీవించాలని కోరుకుంటూ ఈ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుందామని పిలుపునిచ్చారు.



# రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు

## ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉన్న స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 25)**

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుధీర్ బాబు కోరారు. స్థానిక ప్రైవేట్ వైద్యశాల ప్రమాదం జరిగి ఇరువురు వ్యక్తులకు స్నేహ హస్తం ఆధ్వర్యంలో దాతల హరి నారాయణ, మహేంద్ర రక్తదానం చేశారు. యువతీ, యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా సుధీర్ బాబు కోరారు . రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, ఇతర అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది మృతి చెందుతున్నారని, 18 సంవత్సరాలు నిండిన యువత రక్తదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యక రమైన జీవనం సాగించవచ్చునని అలాగే అన్నిటికంటే ముఖ్యంగా రక్తం అందించి ఒక నిండు ప్రాణం కాపాడటానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రాణదాతలు కావాలని, ప్రతిరోజు ఎంతోమంది క్షతగాత్రులు, గర్భిణీలు, రక్తహీనత ఉన్నవాళ్లు తల సేమియా పిల్లలు రక్తం కోసం ఎదురుచూస్తూ ఉండటాన్ని మనం గమనిస్తూనే ఉన్నాము అందులో స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ భాగస్వామ్యంతో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట సభ్యులు రక్తదానం చేయడం జరుగుతుందని రక్తదానం చేసిన ప్రతి స్నేహ హస్తం కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ ఈ రోజు ప్రమాదం జరిగి కాలు, చేయి ఆపరేషన్ల నిమిత్తం సకాలంలో రక్తమందించి ప్రాణాలు కాపాడిన హరి నారాయణ, మహేంద్రలకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

### ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

1947 ఆగస్టు నుండి మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు బాపూజీ నాయకత్వంలో అనేక మంది దేశ నాయకులు, ప్రజలు 1857 నుండి బ్రిటీష్ పాలనపై జరిపిన సుదీర్ఘ పోరాటాలు, త్యాగాల ఫలితమే. అందరికి సమాన హక్కులు-అవకాశాలతో తయారుచేసిన మన రాజ్యంగ ప్రతిని 1950 జనవరి 26 న ఆమోదించడం జరిగింది. ఆ రోజునే మనం రిపబ్లిక్, గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. ఆ మహొద్యమకారులకు నివాళులు అర్పించి, ఏల్లవేళలా మన దేశాన్ని కాపాడుచున్న సైనికులను అభినందిస్తూ, నేడు 75 గణతంత్ర దినోత్సవాన్ని ప్రకాశం జిల్లా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పొదిలి సిఐని, ఎస్ఐని సస్పెండ్ చేయాలి

## లేకుంటే వివిధ రూపాల్లో ఆందోళన

### 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

పొదిలి మండలం సట్లూరు గ్రామంలో యాదవ కులానికి చెందిన వ్యక్తి మరణిస్తే స్మశానం నందు ఈ నెల 23వ తేదీ నాడు కమ్మవారు తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తులు శవాన్ని తగలబెట్టనీయకుండా అడ్డుపడి ఇబ్బందులు పెట్టిన సందర్భంగా విషయం తెలుసుకున్న రామచంద్ర యాదవ్ ఆ గ్రామానికి వెళ్లి మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామములోని యాదవ కులస్తులు అంత చెప్పిన విషయం పొదిలి సిఐ ,ఎస్సై తెలుగుదేశం పార్టీ వారికి సహకరిస్తూ




మమ్ములను అసభ్యకరంగా తిడుతూ కొట్టారని రామచంద్ర యాదవ్‌కి వివరించారు. అనంతరం డి.ఎస్.పి,కి సిఐకి , ఎస్ఐకి ఫోన్ చేయగా ఎవరు ఫోన్ తీయలేదు. నేరుగా వెళ్లి కలిసి బాధితులను ఎందుకు కొట్టారు అని అడుగుదామని పోలీస్ స్టేషన్కు వెళ్లగా పోలీసులు గేట్లు మూసివేసిన సందర్భంగా తప్పని పరిస్థితులలో రామచంద్ర యాదవ్ బాధితులతో కలిసి ధర్నా చేయడం జరిగింది. బాధితులు అందరూ ముక్తకంఠంతో సిఐని, ఎస్ఐని సస్పెండ్ చేయాలని ధర్నా చేయగా పోలీస్‌లు చట్టం తమ చేతుల్లో ఉన్నదని రామచంద్ర యాదవ్ పైన బాధితులు 18 మంది పైన అక్రమంగా కేసులు బనాంచారని, 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.వెంటనే పొదిలి సిఐని, ఎస్సైని సస్పెండ్ చేయకపోతే వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమం చేయవలసి వస్తుందని శ్రీనివాసులు హెచ్చరించారు.

# 3న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు

## నెల్లూరులో జరిగే మహాప్రదర్శన, బహిరంగ సభకు జిల్లా ప్రజలు తరలిరావాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 3వ తేదీ నెల్లూరులో జరిగే మహాప్రదర్శన, బహిరంగ సభకు జిల్లా ప్రజలు తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 1, 2,3వ తేదీలలో నెల్లూరులో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో ఆ మహాసభల పోస్టర్‌ను శనివారం సుందరయ్య భవన్లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కే మాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జీవి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ కె మాబు మాట్లాడుతూ సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1 2,3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్నాయన్నారు. నెల్లూరులో జరుగుతున్న ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యత నెలకొని ఉందన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల క్రిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించి ఎన్డీఏ కూటమికి అధికారాన్ని అప్పగించారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని నమ్మకంతో ప్రజలు టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి ఓట్లు వేసి గెలిపించారన్నారు కానీ అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించకపోగా ప్రజల పై భారాలు మోపుతుందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తయిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పై వేసిన విద్యుత్ బారాలు కంటే అదనంగా విద్యుత్ బారాలను ప్రజల మీద మోపుతున్నారని విమర్శించారు విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం మరింత భారాన్ని ప్రజలపై వేస్తుందని విమర్శించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలకు చర్యలు లేవన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్మించేందుకు మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 3వ తేదీన నెల్లూరులో ఆత్మకూరు బస్టాండ్ నుండి ప్రజా ప్రదర్శన జరుగుతుందన్నారు.అనంతరం విఆర్సి మైదానంలో బహిరంగ సభ జరుగు తుందన్నారు. ప్రదర్శన,బహిరంగ సభలలో జిల్లా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పాదర్తి

## ప్రమాణస్వీకారంలో పాల్గొన్న నూతన జిల్లా అధ్యక్షుడు సెగ్గం




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 25)

మార్కాపురం పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన పాదర్తి ఆంజనేయులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులుగా పాదర్తి ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా నూతన అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బిజెపి పట్టణ అధ్యక్షులుగా ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో పార్టీ కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తకు భారతీయ జనతా పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీలో ధనిక, పేద అనే తేడా ఉండవని ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షుడిగా నన్ను ఎన్నిక చేయడం జరిగిందన్నారు. బిజెపి అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా, నియోజకవర్గాలలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. నూతన పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలోని 35 వార్డుల్లో కమిటీ ఏర్పాటు చేసి, పట్టణం లో పార్టీ అభివృద్ధికి, పార్టీ నాయకుల సహకారం తో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని, జిల్లా అధికార ప్రతినిధి విజయలక్ష్మి, సీనియర్ నాయకులు బొంతల కృష్ణ చిన్నయ్య, ఎర్రగొండపాలెం, పొదిలి, మార్కాపురం మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రావినూతల పెద్ద చెంచయ్యను గుర్తించాలి

### మన్నేటికోట టిడిపి నాయకుల వినతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 25)

ఉలవపాడు మండల పరిధిలో పాత మన్నేటికోట బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి అయిన టిడిపి అంటే ఎనలేని అభిమానంతో పార్టీ అధికారంలో లేకపోతే కుంగిపోవటం అధికారంలోకి వస్తే సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా మారిన టిడిపి, అభిమాని రావినూతల పెద్ద చెంచయ్యను పట్టించుకునే వారే లేరని ప్రాధాన్యత ఎక్కడని చెంచయ్య కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలోని మన్నేటికోట గ్రామానికి చెందిన చెంచయ్య ప్రతి ఎన్నికల్లో దళిత వర్గానికి చెందిన పార్టీ కోసం ధైర్యంగా నిలబడిన ఏకపక్షంగా నిలబడి ఎవరు నిలబడిన అతను చెప్పింది వేదంగా ఉండి నిలబడి పార్టీని గెలిపించేవాడు వ్యక్తి అనే అభిప్రాయాలు ఉన్నాయి. ఆనాడు గ్రామంలో గడ్డం కుటుంబానికి ఎదురు చెప్పే వారే లేరు ఆ కుటుంబాన్ని దగ్గరకు తీసిన పులివర్తి కుటుంబం ఏకపక్షంగా వ్యవహరిస్తూ తెలుగుదేశం పార్టీ వీర అభిమానిని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన ధైర్యంగా టిడిపి కోసం నిలబడిన వ్యక్తి అనే అభిప్రాయాలు ఉన్నాయి. దశాబ్దాలుగా టిడిపి వీరాభిమానిగా ఉన్న పెద్ద చెంచయ్య పార్టీకి చేసిన సేవలు గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సాధారణ టిడిపి కార్యకర్తలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# బిట్స్ విద్యా సంస్థలో జాతీయ ఓటర్ల దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 25)

మండలంలోని కంభాలపాడు గ్రామంలో గల బిట్స్- బెల్లంకొండ విద్యాసంస్థల ప్రధాన ప్రాంగణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాసంస్థలు అధినేతలు బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్ ప్రసంగిస్తూ ప్రపంచంలో భారతదేశం అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశమని, ఓటు హక్కుకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా పేరు నమోదు చేయించు కావాలని, డబ్బు, మద్యం ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, నీతి నిజాయితీ కల్గిన నిస్వార్ధపరులైన నాయకులు లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య, అటల్ బిహారీ వాజ్ పేయ్, వావిలాల గోపాలకృష్ణయ్య లాంటి గొప్ప నాయకులను ఎన్నుకొనిన ఎడల ప్రజాస్వామ్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందన్నారు. అనంతరం విద్యార్థులచే భారత రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకుంటామని దైవ సాక్షిగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రాచార్యులు డాక్టర్ నారపుశెట్టి నాయుడు, తోట శ్రీనివాసులు,అధ్యాపకులు మేహ్రూన్నీసా, టి. దాసులయ్య, కుమారీ హమీదా, ముద్దుల లక్ష్మీకుమారి, కుమారీ ముల్లంగి ప్రణీత, దాక్షాయణి, జ్యోతి శ్రీ నేలటూరి డిబ్బారెడ్డి, జి.భార్గవ నాయుడు, పఠాన్ అబ్దుల్ రహ్మాన్, ఎస్కే రఫీ, యుద్ధం మహేష్, కుప్పాల నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# సూళ్లూరుపేటలో జాతీయ ఓటర్స్ డే

## 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

### తహసీల్దార్ ఎస్‌వి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జనవరి 25)

సూళ్లూరుపేట మండలం లో 15వ జాతీయ ఓటర్స్ డే సందర్భంగా సూళ్లూరుపేట ఆర్ అండ్ బి బంగ్లా నుండి బజారు వీధుల మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ సూళ్లూరుపేట తహసిల్దార్, వీఆర్ఏలు బిఎల్ఓలు, మరియు ప్రతిభ కాలేజ్, గోకుల కృష్ణ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చిన్నెయ్య మాట్లాడుతూ ఓటు హక్కు పై యువత అవగాహన కలిగి ఉండాలని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి, వినియోగించుకోవాలని, యువతను ఉద్దేశించి మాట్లాడారు. సూళ్లూరుపేట తహసిల్దార్ ఎస్ వి నరసింహారావు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ఓటు హక్కు పై భిన్న అభిప్రాయాలతో ఎక్కువ పన్నులు కట్టే వాళ్లకు, చదువుకున్న వాళ్లకు మాత్రమే ఓటు హక్కు ఉండాలనేది కరెక్ట్ కాదని, ప్రపంచంలోనే భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య దేశం అని, అలాంటి భారతదేశంలో ఓటు హక్కు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని నిర్ణయించారని తెలిపారు. కార్యక్రమంలో 60 సంవత్సరాల నిండిన వృద్ధులను సీనియర్ ఓటర్స్ గా పరిగణించి వారిని సన్మానించారు. పై కార్యక్రమంలో ఎంఈఓ శీనయ్య, డిప్యూటీ తహసీల్దార్ సంధ్య, ఆర్ఐ రాజగోపాల్, గోకుల కృష్ణ కాలేజ్, ప్రతిభ కాలేజ్ ప్రిన్సిపల్‌లు సిఆర్‌పి అంకయ్య పాల్గొన్నారు.




# ఫిబ్రవరి 2న "శ్రీ కృష్ణలీలారింఛోళి" గ్రంథావిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)

కళామిత్రమండలి (తెలుగు లోగిలి)-వీవీఐటీ సంస్థల సంయుక్త నిర్వహణలో ప్రముఖ పద్యకవి,గిడుగు పురస్కార గ్రహీత డి.వి.యం.సత్యనారాయణ రచించిన "శ్రీకృష్ణలీలారింఛోళి" గ్రంథావిష్కరణ సభ స్థానిక ఒంగోలులోని యన్.టి.ఆర్ కళాక్షేత్రం,ఆర్.డి.ఓ ఆఫీస్ ప్రాంగణం నందు ఫిబ్రవరి 2 తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని కళామిత్రమండలి(తెలుగు లోగిలి) జాతీయ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నూనె అంకమ్మరావు, సింహాద్రి జ్యోతిర్మయిలు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మరియు పుస్తకావిష్కర్తగా అవనిగడ్డ ఎమ్మెల్యే, పూర్వ ఉపసభాపతి డా.మండలి బుద్ధప్రసాద్ విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వాసిరెడ్డి విద్యా సాగర్ చైర్మన్,వీఐబీఏ-వీవీఐటీ గుంటూరు,గౌరవ అతిథిగా కళారత్న, సరస్వతీపుత్ర డా భూసురపల్లి వెంకటేశ్వర్లు,ఆత్మీయ అతిథులుగా సాహితీ పోషకులు వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), భాషావిభూషణ నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, ఖజానా శాఖ ఉప సంచాలకులు అన్నాపంతుల జగన్నాథరావు, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్‌బాబులతో పాటు మోదుగుల రవికృష్ణ, గాడేపల్లి దివాకర్ దత్తు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, ఘోర కవి సంపత్, యువి రత్నం, తదితరులు అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. సభకు ముందు మోదుగుల రవికృష్ణ రచించిన "శ్రీకృష్ణ భక్త సంవాదం" గల్పికను ధేనువకొండ వెంకట సుబ్బారావు బృందం ప్రదర్శిస్తారని, ఆ తర్వాత చందూ డ్యాన్స్ అకాడమీ చిన్నారులచే దేశభక్తి జానపద నృత్య ప్రదర్శన ఉంటుందని, కోవెలకుంట్ల బాలకోటయ్య, మిడసల మల్లికార్జునరావు, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, బీరం అరుణ, మహతి తన్నీరు బాలాజీ, ఓరుగంటి ప్రసాద్, తదితరులు నిర్వహణ సహకారాన్ని అందిస్తారని తెలిపారు.

# రావులకొల్లులో జాతీయ ఓటర్ల దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 25)

మండలంలోని రావులకొల్లు ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. బిఎల్వోలు మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాలు వయసు నిండిన యువతి, యువకులు ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అందుకోసం జనవరి 25 తేదీన ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, మొదటిసారిగా ఓటరుగా నమోదు చేసుకునే వారికి సహాయం చేయటం దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి లీడర్ చిడిపోతూ శ్రీకాంత్, బిఎల్ఓ లు ఎం శ్రీకాంత్, హరికృష్ణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల దినోత్సవంలో పాల్గొన్న దాదా






(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 25)

కంభం మండల బాలికల గురుకుల పాఠశాల నందు గల 53, 56, 57 పోలింగ్ బూత్ల నందు ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్( దాదా) పాల్గొని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పోలింగ్ స్టేషన్ పరిధిలో ముగ్గుల పోటీలు నిర్వహించి పార్టీసిపేషన్స్ కు సర్టిఫికెట్లు, సీనియర్ సిటిజన్ మొగల్ గఫార్ బేగ్ సన్మానం, ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మహమ్మద్ మున్వర్, బిఎల్‌వోలు షేక్ ఖాదర్ వలి, షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

# ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ఓటు వేస్తాం



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 25)

కులం, మతం, జాతి, వర్గం, భాష తదితర ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ఓటు వేస్తామంటూ ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో మాల్యాద్రి అధ్యక్షతన మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాల్యాద్రి ప్రజాస్వామ్య విలువలను, ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# గంగమ్మ తల్లి దేవస్థానానికి సిమెంట్ విరాళం

### దారపనేని సౌజన్యంతో 200ల కట్టలు అందజేసిన బోయిళ్ళ



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 25)

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలగండి ప్రాజెక్టు దగ్గర నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవస్థానానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్ సౌజన్యంతో సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి దేవస్థానానికి 200 కట్టల సిమెంటును విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు మానం వెంగళరావు బోయిళ్ళ నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు చెనికల చిన మాల కొండయ్య(బొజ్జయ్య), దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, మానం వెంగళరావు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)

1947 ఆగస్టు నుంచి మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అనేక మంది దేశ నాయకులు, ప్రజలు 1857 నుండి బ్రిటీష్ పాలనపై జరిపిన సుదీర్ఘ పోరాటాలు, త్యాగాల ఫలితమే. అందరికి సమాన హక్కులు - అవకాశాలతో తయారు చేసిన మన రాజ్యంగ ప్రతిని 1950 జనవరి 26 న ఆమోదించడం జరిగింది. ఆ రోజునే మనం రిపబ్లిక్, గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. ఆ మహోద్యమకారులకు నివాళులర్పించి, ఎల్లవేళలా మన దేశాన్ని కాపాడుచున్న సైనికులను అభినందిస్తూ, నేడు 75 గణతంత్ర దినోత్సవాన్ని ఒంగోలు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ అందరకీ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఏకేయూలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

## ప్రధానోపన్యాసం చేసిన విసి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి

## విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

దేశ వ్యాప్తంగా జరుగుతున్న 75వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సెమినార్ హాల్ నందు ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్. ఆద్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనివర్శిటీ అధికారులను ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ సభా వేదికపైకి ఆహ్వానించారు. ఈ సమావేశానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ రాజమోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రకేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ భారతావనిలో ఎన్నికల నిర్వహణ అనేది పెద్ద ప్రహసనమని, ఇందు కోసం భారత ఎన్నికల సంఘం రమారమి ఆరు మాసాల ముందు నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. భారతావనిలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన 1952వ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 16 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని ప్రారంభంలో ఈ నిర్వహణ బాధ్యతను సుకుమార్ సేన్ ఆద్వర్యంలో చేపట్టి విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. మారిన కాలానికి అనుగుణం గా శాస్త్ర సాంకేతిక రంగాల్లో చోటు చేసుకున్న విప్లవాత్మకమైన మార్పుల కారణంగా నేడు భారత ఎన్నికల సంఘం ఓటు చేర్చుకునే దశ నుంచి ఓటు హక్కును వినియోగించు కునేంత వరకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రొఫెసర్ మూర్తి వివరించారు. ఇందుకోసం ఓటర్ల అవగాహనా సదస్సులు, ఓటర్ల చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో ఓటు హక్కును వినియోగించు కోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరుగుతుందని ఆయన అన్నారు. సువిశాల భారతావనిలో 100 కోట్లకు పైగా నేడు ఓటు హక్కును కలిగి ఉన్నారని, ప్రపంచం లో అనేక దేశాల ఓటర్లు కలిసినా భారతావనిలో ఉన్నంత మంది ఓటర్లు ఉండరని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తప్పకుండా ఎందుకు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలో సవివరంగా సభికులకు వివరించారు. అనంతరం ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు తన ప్రసంగంలో ఓటు హక్కు ప్రాధాన్యతను యువతీ యువకులకు వివరించారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాలకులను ఎంపిక చేయడం కోసం మాత్రమే గ్రామ పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంటు స్థాయి వరకు ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన వివరించారు.మరొక వక్త, ఏ.కే.యూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలామణి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ భారత ఎన్నికల సంఘం ఓటు హక్కును కల్పిస్తుందని, ఒకప్పుడు ప్రజలు బ్యాలెట్ పేపరు ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కునేవారని, అయితే ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ఓటు హక్కును ఈ.వి.ఎం యంత్రాల ద్వారా వినియోగించుకొని వి.వి.ప్యాడ్ ద్వారా సరిచూసుకోవడం జరుగుతుందని ఆమె వివరించారు. వక్తల ప్రసంగాలు పూర్తి అయిన అనంతరం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు బోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థుల చేత ఎన్నికల సంఘం సూచించినటువంటి ప్రతిజ్ఞ భారతదేశ పౌరుల మైన మేము, ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాంలి అని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణ కార్యక్రమం ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ పిల్లి వెంకట రావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# కంబాలపాడులో జాతీయ ఓటర్ల దినోత్సవం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 25)**

మండలంలోని కంభాలపాడు ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల (బీఎల్‌వో కార్యాలయం) ఆవరణలో శనివారం జాతీయ ఓట్ల దినోత్సవ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిట్స్ విద్యాసంస్థల అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్క పౌరుడు ఓటర్‌గా తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. అలాగే ఓటర్లు తమ పవిత్రమైన ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొనికోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, షేక్ బాబాజీ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవులూరి నాయుడు, కల్లూరి రవి కుమార్‌రెడ్డి, సలగల రామయ్య, ఉపాధ్యాయులు పద్మజ, సుబ్బారెడ్డి, రాజేశ్వరరావు, హనుమాయమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అందరూ కలిసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు.






# ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే "మన ఊరు-మన ఎమ్మెల్యే" కార్యక్రమం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 25)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పట్టణంలోని 4వ వార్డులో "మన ఊరు- మన ఎమ్మెల్యే" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కలియతిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగో వార్డులో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందని, పంట కాలవలో మురుగు బ్లాక్ అయ్యి మురుగునీరు ప్రవహించడం లేదని అందువలన తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ దోమల సమస్యతో డెంగు చికెన్ గున్యా లాంటి జబ్బులు ప్రజలకు వస్తున్నాయని అన్నారు. ఈ సమస్యను రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు తక్షణమే స్పందించి రెండు మూడు రోజుల్లో ఈ సమస్య పరిష్కరించాలని అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలు కొత్త పెన్షన్లకు కొత్త రేషన్ కార్డులు కావాలని ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.









# ఉల్లాసు వాలంటీర్ టీచర్స్‌కు పుస్తకాలు పంపిణీ




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 25)**

పొదిలి మండల మహిళా సమాఖ్య (వెలుగు ఆఫీస్) నందు ఉల్లాసు ప్రోగ్రాం పైన వాలంటీర్ టీచర్లుకు వాచక పుస్తకాలు యం ఈఓ శ్రీనివాసరెడ్డి ద్వారా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిరక్ష్యరాస్యులైన మహిళలకు స్వచ్ఛందంగా చదువు నేర్పించేందుకు ముందుకు వచ్చిన వాలంటీర్ టీచర్లు అందరికీ అభినందనలు తెలియజేశారు. పొదిలి మండలం నందు డ్వాక్రా మహిళలలో ఉన్న 1039 మంది నిరక్షరాస్యులైన మహిళలకు మార్చి 31లోపు వారికి చదువు నేర్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ చెన్నారెడ్డి తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిణి మాట్లాడుతూ మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గోపాలకృష్ణ, సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిసా, వీఓఏలు, వాలంటరీ టీచర్‌లు పాల్గొన్నారు.

# చౌటపాలెంలో డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 25)

మండలంలోని చోట పాలెం గ్రామంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులో విచారణలో భాగంగా శనివారం నూతన డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ కేసుకు సంబంధించిన సాక్షులను చౌటపాలెం గ్రామంలో విచారించి అనంతరం పొన్నలూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్థానిక ఎస్ఐ కే అనుక్‌తో మండల పరిధిలోని విశేషాలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతుల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో అనారోగ్య సమస్యలు దూరం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 25)**

క్రీడలతో అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జ్ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. గణతంత్రం దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎస్వికెపి కళాశాలలో న్యాయవాదులకు బార్ అసోసియేషన్ తరఫున నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ ను ఆయన ప్రారంభించారు. నిత్యం సమస్యలతో సతమతమయ్యే వారికి క్రీడలు ఎంతో మానసిక ఉత్తేజాన్ని ఇస్తాయని ఈ సందర్భంగా న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. అనంతరం టాస్క్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. కాగా హోరా హోరిగా జరిగిన మ్యాచ్ లో న్యాయవాది అన్వర్ బేగ్ టీం బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి టోర్నమెంట్ విజేతగా నిలిచారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి జె కిషోర్ కుమార్, మెజిస్ట్రేట్ ఎం బాలాజీ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూపాని కాశయ్య, అనిల్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటు పౌరుల ప్రాథమిక హక్కు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 25)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. మొదటిగా నిర్వహించిన బైక్ ర్యాలీలో స్వయంగా బైక్ నడిపిన ఎమ్మెల్యే వారు పాల్గొని అందరిని ఉత్సాహపరిచారు. అనంతరం నాయుడు బజార్లో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు అబ్బురపరిచాయి. అనంతరం మహిళలు మ్యాజికల్ చైర్స్ ఆటలో పాల్గొని అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా రంగవల్లుల, కరాటే, మ్యాజికల్ చైర్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ అధికారులు ఎంతో కష్టపడి ప్రజల్లో ఓటు హక్కు పై అవగాహన తీసుకురావడానికి నిర్వహించిన బైక్ ర్యాలీ గాని, రంగవల్లుల పోటీ కానీ, కరాటే విన్యాసాలు గాని, మ్యాజికల్ చైర్స్ ఆటగాని నిర్వహించారని వారిని అభినందించారు. ఓటు పౌరుల ప్రాథమిక హక్కు అని దానిని సక్రమంగా ఉపయోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పుడిప్పుడే మార్కాపురం ప్రాంతం అభివృద్ధి చెందుతుందని త్వరలోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధిస్తామని, వెలుగొండ పూర్తిచేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చెందిన ప్రాంతంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాథ్, మార్కాపురం ఎమ్మార్వో చిరంజీవి, మార్కాపురం సిఐ సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, మండల కన్వీనర్ రామాంజనేయరెడ్డి, నాయకులు మలపాటి వెంకటరెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.















# పారిశుద్ధ్య పనులు పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)

ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు రోజువారి శానిటరీ పర్యవేక్షణ పనులలో భాగంగా శనివారం నాలుగో శానిటరీ డివిజన్ పరిధిలో గల చర్చి సెంటర్ నందు జరుగుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయము 7 గంటల లోపల నగరంలో గల మెయిన్ రోడ్ లను తప్పనిసరిగా శుభ్రపరిచే విధముగా చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటరీ సూపర్వైజర్, ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. కమిషనర్ శనివారం ఉదయం కొత్తపట్నం బస్టాండ్ సమీపంలోని రైతు బజార్ పక్కనగల అన్న క్యాంటీన్లో పేద ప్రజలకు అందిస్తున్న టిఫిన్ యొక్క నాణ్యతను పరిశీలించారు. తర్వాత క్యాంటీన్లో సాధారణ ప్రజలతో మాట్లాడి వారికి అన్నా క్యాంటీన్ల నందు అందుతున్న ఆహారం యొక్క నాణ్యతను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు కూడా నగరంలో గల అన్నా క్యాంటీన్ అన్నింటిని వాటికి సంబంధించిన నోడల్ ఆఫీసర్లు తప్పనిసరిగా విజిట్ చేసి అక్కడ ప్రజలకు అందజేయబడుతున్న ఆహారం యొక్క నాణ్యత గురించి తప్పనిసరిగా తమకు నివేదికను అందజేయాలని ఆదేశాలు ఇచ్చామని, అందులో భాగంగా తాను కూడా ప్రతిరోజు ఒక అన్న క్యాంటీన్‌ని పరిశీలించడం జరుగుతుంది అని తెలిపారు. ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ ఆర్టీసీ బస్టాండ్ దగ్గర కర్నూల్ రోడ్‌లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను నగరపాలక సంస్థ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)

ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గ్రంథాలయ సిబ్బంది,పాఠకులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఓటరు దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ 1947లో స్వాతంత్రం వచ్చిన మూడేళ్ల తర్వాత 1950 జనవరి 26న దేశ రాజ్యాంగంలోకి వచ్చింది. దేశంలో ఎన్నికల సంఘాన్ని జనవరి 25 1950లో స్థాపించారు. దీంతో జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడానికి జనవరి 25వ తేదిని ఎంపిక చేయడం జరిగింది. జాతీయ ఓటర్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశం దేశంలోని పౌరులకు ఓటు పట్ల అవగాహన కల్పించడం వారు ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం జాతీయ ఓటర్ల దినోత్సవం దేశంలోని పౌరులను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలాగా ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠకులు దేవసహాయం ,దాసరి సుందరం మాట్లాడుతూ ఇప్పటికీ ఓటరు గుర్తింపు లేని వ్యక్తులకు ఈ జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమాలు చేయటం వలన ఓటు హక్కు పట్ల గురించి అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ దేశంలోని జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ 2011 లో ప్రారంభించగా, దేశంలో తొలిసారిగా 2011 జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరిగిందని అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందని ఏ దేశమైనా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటర్లు ముఖ్యపాత్ర పోషిస్తారని ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేసేందుకు ఓటు పనిచేస్తుందని దేశంలోని నూతన ఓటు వేయమని ప్రోత్సహించడం కొత్త ఓటర్లను చేర్చడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది జి.శాంసన్, యం.శివ కుమారి, యస్ అనిల్ బాబు, మృదుల్ కుమార్ ,పాఠకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మార్కాపురం టౌన్ అధ్యక్షులు ఇస్మాయిల్ కుమార్తె వివాహానికి హాజరైన ప్రముఖులు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 25)

కాంగ్రెస్ పార్టీ మార్కాపురం టౌన్ అధ్యక్షులు ఇస్మాయిల్ కుమార్తె వివాహం స్థానిక బి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు శనివారం అట్టహాసంగా జరిగింది. ఈ వివాహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ జనరల్ సెక్రటరీ ఈద సుధాకర్‌రెడ్డి, రైల్వే డిఆర్‌ఈసిసి మెంబర్ ఎంఎన్ రెడ్డి, అన్వర్ హుస్సేన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిలకల వేంకటేశ్వరరెడ్డి, శీలం రామ కృష్ణరెడ్డి, మార్కాపురం, దర్శి నియోజకవర్గ ఇన్చార్జిలు సయ్యద్ జావీద్ అన్వర్, పుట్లురి కొండారెడ్డి, పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండల అధ్యక్షులు నసీరుద్దీన్, సుబ్బారావు, బడే సాహెబ్, మార్కాపూర్ టౌన్ ముతవల్లిల కమిటీ అధ్యక్షులు సఫ్దర్ అలి బేగ్, గఫారియా మసీదు ముతవల్లి సయ్యద్ ఇంతియాజ్, రైతు సంఘం నాయకులు గాలి వెంకట రామిరెడ్డి, సిపిఎం నాయకులు బాల నాగయ్య హాజరై నూతన వధూవరులు నిండు నూరేళ్లు కలసి మెలసి సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# కంభంలో ఆదివారం మాంసం విక్రయాలు బంద్



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 25)

కంభం మేజర్ పంచాయతీ పరిధిలో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పట్టణంలో ఎటువంటి మాంసాహార విక్రయాలు జరుపకూడదని కంభం మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జంతువధశాలలు, చేపల మార్కెట్, చికెన్ షాపులు మరియు అన్ని రకముల మాంసం విక్రయాలను ఆదివారం మూసివేయవలసినదిగా ఆదేశాలు జారీచేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధముగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరికలు జారీ చేశారు.

# విద్యార్థులకు ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)

ఒంగోలు నగరంలోని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హర్షిణి కాలేజీలో చదువుతూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఇద్దరు విద్యార్థులకు 40 వేల రూపాయలు ఫీజును అందించారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం అధ్యక్షులు మండవ మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి అలా హనుమంతు రావు, గౌరవ అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ రఘుపతి రావు, పావులూరి బాపయ్య చౌదరి, అబ్బూరి నవీన్, నాగుబోయిన భాస్కర్ రావు, వడ్డెంపూడి సుజాత , పాటిబండ్ల వెంకటేశ్వర్లు, దుగ్గినేనీ వెంకటరావు, గోగినేని శ్రీను, తదితరులు ఉన్నారు.

# విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు

## ఇంచార్జి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి డి అమ్మన రాజా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)

చిన్నతనం నుంచే విలువలతో కూడిన విద్య క్రమశిక్షణ వలన జీవితంలో ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చని ఇంచార్జి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి డి అమ్మన రాజా అన్నారు. ఈనెల 25వ తేదీ ఒంగోలు పట్టణంలోని బాల సదన్ సందర్శించిన న్యాయమూర్తి అక్కడ విద్యార్థులకు అందుతున్న వసతి సదుపాయాలు, భోజన సదుపాయాలను పరిశీలించారు. సంబంధిత దస్త్రాలు,కార్యాలయ నిర్వహణ పరిశీలించారు. మరింత మెరుగైన సదుపాయాల కోసం, వసతుల కోసం మెరుగైన సూచనలు అందించారు. చట్టపరంగా విద్యార్థులకు అవసరమైన న్యాయ సహాయాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్ పాల్గొన్నారు.

# ఎంఆర్ఓ చిరంజీవికి ఉత్తమ తహసీల్దార్ అవార్డు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 25)

పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం మండలంలో గత కొన్ని రోజుల నుంచి భూచోళ్ళ గుండెల్లో వణుకు పుట్టిస్తున్న మార్కాపురం తహసీల్దార్ చిరంజీవికి ప్రకాశం జిల్లా ఉత్తమ తహసీల్దార్ అవార్డుకి ఎంపిక చేశారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో ఆదివారం జరిగే వేడుకల్లో కలెక్టర్ తమీమ్ అన్సారీయా చేతుల మీదుగా ఆయన అవార్డు స్వీకరించనున్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com